www.bhadradrinews.com

భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily



4 లో..

సార్కోపెనియా ఎందుకు వస్తుంది?

రైతులకు వరం.. పంట కుంటలతో భూగర్భ జలాల పెంపు



3వ పేజీల్లో

హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 211, మంగళవారం 1-9-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు : 6 వేల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam

చేయూత పింఛన్ల దరఖాస్తుల

గడువు పొడిగింపు

సెప్టెంబర్ 15 వరకు కొనసాగిస్తూ నిర్ణయం

హైదరాబాద్:

చేయూత పింఛన్ల దరఖాస్తుల గడువును తెలంగాణ ప్రభుత్వం పొడిగించింది. సెప్టెంబర్ 15 వరకు గడువు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. చేయూత పథకం కింద కొత్త సామాజిక పెన్షన్ల కోసం ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరిస్తోంది. రాష్ట్రంలో కొత్తగా 2.50 లక్షల మందికి కొత్త పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయించింది.

మిగతా 2లో..



సింధు జలాలపై తీర్పు..

తోసిపుచ్చిన భారత్

ప్రపంచబ్యాంక్ ఏర్పాటు చేసిన మధ్యవర్తిత్వ కోర్టుకు ఆ పరిధిలేదని వెల్లడి

2లో

గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా హైదరాబాద్

తీర్చిదిద్దే దిశగా సర్కారు అడుగులు: సీఎం రేవంత్

- సీఎం నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం బ్రిటన్, అమెరికా పర్యటన విజయవంతం
- పర్యటనలో కీలక, అవగాహనా ఒప్పందాలపై ప్రత్యేక నివేదికను
- సీఎం రేవంత్‌కు అందించిన కమిటీ

హైదరాబాద్:

హైదరాబాద్‌ను దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మక మైన 'గ్లోబల్ నాలెడ్జ్ హబ్'గా తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఇటీవల బ్రిటన్, అమెరికా దేశాల్లో చేపట్టిన సుదీర్ఘ పర్యటన విజయవంతమైంది. ఈ విదేశీ పర్యటనలో సాధించిన చారిత్రాత్మక పురోగతి, ప్రపంచ ప్రఖ్యాత విద్యాసంస్థలతో కుదిరిన కీలక ఒప్పందాలు, అవగాహనా ఒప్పందాలు లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ల సమగ్ర వివరాలతో కూడిన ప్రత్యేక నివేదికను ప్రభుత్వం నియమించిన ఉన్నత స్థాయి కమిటీ సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసింది.ఐటీ, పరిశ్రమలు, ఫార్మా, లైఫ్ సైన్సెస్, పరిశోధన, డిఫెన్స్ రంగాల్లో ఇప్పటికే ప్రపంచ పటంలో ప్రత్యేక ముద్ర వేసిన హైదరాబాద్ నగరాన్ని,

మిగతా 2లో..

ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివరకు రూ.1.24 కోట్ల జీతం తీసుకున్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ కోసం ప్రభుత్వం రూ.22 కోట్లు ఖర్చు చేసింది. వెయ్యి రోజుల్లో రూ.22 కోట్ల ప్రజల సొమ్మును తీసుకున్నారు. రూ.22 కోట్ల ప్రజల సొమ్ము తిన్న వ్యక్తి ఒక్కనాడు కూడా ప్రజల కోసం బయటికి రాలేదు. బంధువులు చనిపోతే వెళ్తారు. మనవడి కోసం ఆస్పత్రికి వెళ్తారు. వెయ్యి రోజులుగా ఫామ్‌హౌస్‌లోనే ఉన్న వ్యక్తికి జీతభత్యాలు అవసరమా?. పని చేయకుం డా ప్రజల సొమ్ము తింటున్న ప్రతిపక్షనేత సెప్టెంబర్ 6వ తేదీలోపు రాజీనామా చేయాలి.. ప్రభుత్వ సొమ్ము తిరిగి చెల్లించాలి"

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



మూసీ నదిపై మూసారాంబాగ్‌లో నిర్మించిన కొత్త వంతెనను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నాం

- సెప్టెంబర్ 6లోపు కేసీఆర్ రాజీనామా చేయాలి
- ఆయన కోసం ప్రభుత్వం చేసిన ఖర్చు రూ.21 కోట్లు
- నగరంలో ఏడాదిలోపు లక్ష ఇందిరమ్మ ఫ్లాట్లు
- అంబర్‌పేట-మూసారాంబాగ్ మధ్య హైలెవల్
- బ్రిడ్జీని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్:

రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రణాళికబద్ధంగా రాష్ట్రంలో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.

మిగతా 2లో..



మంత్రి కొండా సురేఖ లేకుండానే ఆమె నియోజకవర్గంలో కార్యక్రమాలను ప్రారంభిస్తున్న మంత్రులు, ప్రజాప్రతినిధులు

కొండా'ప్రొటోకాల్' ఫైట్..!

మంత్రి పదవి డౌట్..!

శిలాఫలకాలు, బ్యానర్లపై అధికారికంగానే పేరు తొలగింపు

మంత్రివర్గ విస్తరణకు ముందే బర్తరఫ్..?

అభివృద్ధి కార్యక్రమాలు.. ప్రొటోకాల్ వివాదానికి దారితీశాయి. కేసముద్రం మండలంలో తాజాగా నిర్వహించిన పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో మంత్రి సురేఖ ఫొటో కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. గతంలోనూ అధికారిక కార్యక్రమాల్లో ఇదే పరిస్థితి ఎదురైన నేపథ్యంలో.. వరుసగా జరుగుతున్న ఈ పరిణామాలపై అధికారులు ఎలా వివరణ ఇస్తారన్నది ఆసక్తికరంగా మారింది. మంత్రి సురేఖకు మరోసారి అవమానం జరిగిందంటూ కొందరు కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు అభిప్రాయం వ్యక్తం చేసినట్లు సమాచారం.

మహబూబాబాద్ :

కేసముద్రం మండల పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి నిర్వహించిన కార్యక్రమాల్లో శ్రీనివాస్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాలకు సంబంధించిన శిలాఫలకాలపై, ఫ్లెక్సీలు, బ్యానర్లు, ప్రచార సామాగ్రిలో పలువురు ఇతర పార్టీల ప్రజాప్రతినిధుల చిత్రాలు కనిపించినప్పటికీ మంత్రి సురేఖ ఫొటో లేకపోవడం స్థానికంగా చర్చకు కారణమైంది.గతంలో కూడ మహబూబాబాద్ నియోజకవర్గంలో గూడూరు మండలంలో జరిగిన అధికారిక కార్యక్రమంలో కూడా మంత్రి సురేఖ ఫోటో లేకపోవడం చర్చనీయాంశం అయ్యింది. జిల్లా సమీకృత కార్యాలయంలో మహబూబాబాద్ ఎస్పీ ఏర్పాటు చేసిన పోలీస్ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో కూడ మంత్రి సురేఖ ఫోటో లేకపోవడం గమనార్హం.

మిగతా 2లో..

విదేశాల్లో భిన్నత్వంలో ఏకత్వం..

స్వదేశంలో మాత్రం తూట్లు!



న్యూయార్క్‌లో ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ కొత్త భాష్యం

దేశంలో మాత్రం మైనారిటీలపై భిన్న స్వరం

న్యూయార్క్:

అమెరికా గడ్డపై "ముస్లింలకు భారత్‌లో స్థానం లేదంటే అతడు హిందువు కాదు" మరి ఈ మాటలు స్వదేశంలో ఎందుకు వినిపించవు?"విదేశీ గడ్డపై ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ చెప్పిన మాటలు ఇప్పుడు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. న్యూయార్క్‌లో జరిగిన విశ్వ మత పెద్దల సమావేశంలో ఆయన "భారత్‌లో ముస్లింలకు స్థానం లేదని భావించే వ్యక్తి హిందువు కాదు" అని ప్రకటించారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి నిలయమని, అన్ని మతాలను గౌరవించాలన్న సందేశాన్ని ఇచ్చారు. అయితే భగవత్ వ్యాఖ్యలపై అసలు ప్రశ్న ఇప్పుడు న్యూయార్క్‌లో చెప్పిన మాటల గురించి కాదు.. అవే మాటలు భారతదేశంలో ఎందుకు అంత బలంగా వినిపించవన్నదే!

అమెరికాలో ఒక మాట.. భారత్‌లో మరో మాట?

విదేశాల్లో భారతదేశం బహుళత్వం, మత సామరస్యం, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని చెప్పడం సులభమే. కానీ దేశంలో మతం, కులం, ఆహారం, దుస్తులు, భాష ఆధారంగా సమాజంలో విభజనలకు దారితీసే రాజకీయవాతావరణంపై ఆర్ఎస్ఎస్ ఎంత స్పష్టంగా మాట్లాడుతోంది? అన్నదే ఇప్పుడు చర్చ. భగవత్ అమెరికా వేదికపై చెప్పిన "ముస్లింలు భారత్‌లో ఉండకూడదని భావిస్తే అతడు హిందువు కాదు"

మిగతా 2లో..

పెద్దపులి తిరుగుతాంది..

జర పైలం!



- ఎద్దును చంపింది..ఏం చేస్తదోనని జనం బెంబేలు
- వ్యవసాయ పనులకు వెళ్లాలంటేనే భయం
- పలు మండలాల్లో పులి పాదముద్రలు
- రావణ్‌పల్లి అటవీ ప్రాంతంలో మళ్లీ దాడి.. ఎద్దు మృతి



రావణ్‌పల్లి అటవీ ప్రాంతంలో పెద్దపులి దాడి చేయడంతో మృతి చెందిన ఎద్దు

ఆసిఫాబాద్/సిర్పూర్‌టి :కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. సిర్పూర్(టి) మండలం మేడిపల్లి గ్రామ శివారులో మేతకు వెళ్లిన ఎద్దుపై పెద్దపులి దాడి చేసి చంపడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రావణ్‌పల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఈ ఘటనను అటవీశాఖ అధికారులు నిర్ధారించారు.కౌటాల, సిర్పూర్(టి), బెజ్జూరు, చింతలమానేపల్లి, పెంచికల్‌పేట తదితర ప్రాంతాల్లో పులి సంచారానికి సంబంధించిన ఆనవాళ్లు, పాదముద్రలు కనిపించడంతో రైతులు, వ్యవసాయ కూలీలు ఆందోళన చెందుతున్నారు. పంటల సాగు పనులు ముమ్మరంగా సాగుతున్న సమయంలో పులి సంచారం పెరగడంతో పొలాలకు వెళ్లేందుకు జనం భయపడుతున్నారు. పులి కదలికలను గుర్తించేందుకు అటవీశాఖ అధికారులు కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా కొనసాగిస్తున్నారు. గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తూ అటవీ ప్రాంతాల్లోకి వెళ్లవద్దని సూచిస్తున్నారు. పశువుల

మిగతా 2లో..

నీటిని యథేచ్ఛగా తరలిస్తుంటే ప్రభుత్వం

మౌనమేలా?

రాష్ట్రంలో ప్రశ్నార్థకంగా ఆడబిడ్డల భద్రత

తుక్కుగూడ ఘటనే ఇందుకు నిదర్శనం: హరీశ్



హైదరాబాద్:నీటి కేటాయింపులు లేకున్నా.. వరద జలాలు రాకున్నా.. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఏపీ ప్రభుత్వం బేసిన్ దాటి కృష్ణా జలాలను యథేచ్ఛగా తరలిస్తుంటే సీఎం రేవంత్‌రెడ్డి చోద్యం చూస్తుండటం తెలంగాణకు తీరని ద్రోహమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు మండిపడ్డారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. "ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో సాగునీటి కష్టాలు తీవ్రమవుతుంటే.. మరోవైపు ఏపీ ప్రభుత్వం తెలంగాణ నీటి హక్కులపై దండెత్తి కృష్ణా జలాలను అడ్డగోలుగా తరలిస్తోంది. కృష్ణా బేసిన్‌లో భాగమైన భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నీళ్లు లేక ఆయకట్టలు ఎండిపోతుంటే.. మరోవైపు బేసిన్‌తో సంబంధం లేని ప్రాంతాలకు ఏపీ నిబంధనలు ఉల్లంఘిస్తూ, యథేచ్ఛగా నీటిని తరలిస్తోంది. మాల్యాల, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు, నాగార్జున సాగర్ కుడి కాల్వ.. ఇప్పుడు వెలిగొండ! తెలంగాణ వాటా నీటిని ఏపీ తరలిస్తున్నా రేవంత్ ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదు? రంగారెడ్డి, పాలమూరు, నల్లగొండ సహా తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తీరని ద్రోహం ఇది. తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా నీళ్లను మన పొలాలకు మళ్లించాల్సిన సీఎం రేవంత్.. ఏపీకి పరోక్షంగా ఎందుకు సహకరిస్తున్నారు? ప్రాజెక్టుల నిర్వహణ, నీటి వినియోగాన్ని పర్యవేక్షించాల్సిన కేఆర్ఎంబీ

మిగతా 2లో..

అందరి అవినీతి

బయటపెడతా

- తెలంగాణ కోసం కష్టపడితే నన్ను గెంటేశారు
- జీవితంలో ఎవరిని క్షమించినా ప్రశాంత్‌రెడ్డిని క్షమించను
- నేను ఏ తప్పూ చేయకున్నా తిహార్ జైలులో పెట్టారు
- అండగా ఉండాల్సిన పార్టీయే నన్ను అన్యాయంగా గెంటేసింది
- అయినా నిప్పలా తిరిగి వచ్చాను
- నిజామాబాద్ పాంచజన్య సభలో కవిత భావోద్వేగ వ్యాఖ్యలు



నిజామాబాద్ :

తెలంగాణ కోసం కష్టపడ్డ తనను అన్యాయంగా బయటకు గెంటేశారని, ఎంతో కష్టపడి పార్టీ అధికారంలోకి వచ్చేలా చేసిన సొంత పార్టీలోనే నాకు స్థానం లేకుండా పోయిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తాను ఏ తప్పూ చేయకున్నా తిహార్ జైలులో పెట్టారని అన్నారు. తండ్రిని బిడ్డను వేరుచేయడంలో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డిదే మొదటి పాత్ర అని ఆమె దుయ్యబట్టారు. ఆయన శకుని పాత్ర పోషించినట్లు ఆరోపించారు. నిజామాబాద్‌లో నిర్వహించిన పాంచజన్య సభలో కవిత మాట్లాడుతూ కంటతడి పెట్టారు. హరీశ్‌రావునో, సంతోష్‌రావునో క్షమిస్తానేమో గానీ.. ప్రశాంత్‌రెడ్డిని మాత్రం క్షమించను. ఆయనకు నా

మిగతా 4లో..



కెనడాను వీడండి



ఆ దేశం దారుణమైన దుర్వినియోగదారు

వెంటనే వచ్చేయాలని అమెరికా కంపెనీలకు సూచన

వాషింగ్టన్,ఆగస్ట్31:

అమెరికా-కెనడా మధ్య వాణిజ్య యుద్ధం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలకు కెనడా ప్రధాని మార్క్ కార్నీ సహా ఇతర నేతలు గట్టిగా బదులు ఇస్తుండటంతో రెండు దేశాలు సంబంధాలు దిగజారుతున్నాయి. ఈ క్రమంలోనే ట్రంప్ మరోసారి ఆ దేశంపై విరుచుకుపడ్డారు. తమకు కెనడా నుంచి ఏమీ వద్దని పేర్కొన్న ఆయన తమ సుంకాలను తప్పించుకునేందుకు అక్కడి కంపెనీలన్నీ అమెరికాకు తరలివచ్చేయాలని సూచించారు. ఆ దేశం దారుణమైన దుర్వినియోగదారు అని మండిపడ్డారు. ఈ మేరకు ట్రూత్‌లో వరుస పోస్టులు పెట్టారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో నేను పోటీ చేస్తున్నానని ప్రకటించిన సమయంలోనే డెట్రాయిట్‌లోని కీలక ఫ్యాక్టరీని మూసివేయడానికి ఫోర్డ్ సిద్ధమైంది. ఎన్నికల్లో నేను అధికంలోకి రావడంతో ఏం జరుగుతుందో చూద్దామని ఆ సంస్థ వేచి చూసింది. ఇప్పుడు నిరంతరాయంగా నడుస్తూ.. భారీగా లాభాలను ఆర్జిస్తోంది. జనరల్ మోటార్స్, ఇతర సంస్థల విషయంలో ఇలాంటి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. సుంకాల వల్లే ఇదంతా జరిగింది. మనకు కెనడియన్ కార్లు, పరికరాలు సహా ఏమీ వద్దు. కెనడాతో వాణిజ్యంలో అమెరికా ఏటా 60 బిలియన్ డాలర్లుకుపైగా నష్టపోతోంది. దశాబ్దాలుగా ఈ దోపిడీ జరుగుతోంది. ఏనాడో మననుంచి లాగేసుకున్న వ్యాపారాలన్నీ సుంకాలను తప్పించుకోవడానికి ఇప్పుడు అమెరికాకు బారులు తీరుతున్నాయి. కెనడా పట్ల కఠిన వైఖరిని అవలంబించడంలో

మిగతా 4లో..

పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పే ప్రయత్నాలకు

భారత్ మద్దతు

ఉద్రిక్తతల వేళ ఇరాన్ అధ్యక్షుడితో మోదీ భేటీ

బిష్‌కెక్:పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వేళ ప్రధాని నరేంద్ర మోదీ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో భేటీ అయ్యారు. షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా ఇరువురు నేతలు కిర్గిస్థాన్‌లో ద్వైపాక్షిక సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా-ఇరాన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత భారత ప్రధాని మోదీ ఇరాన్ అధ్యక్షుడిని కలవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ సమావేశంలో యుద్ధం ముగింపు, హర్మూజ్ జలసంధి దిగ్బంధనం వంటి కీలక అంశాలపై చర్చించారు. పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పే

మిగతా 9లో..



ఢిల్లీలో మరో నిర్భయ తరహా ఘటన..

లిఫ్ట్ ఇచ్చి, కదులుతోన్న బస్సులో బాలికపై గ్యాంగ్ రేప్



4లో

అంతకంతకూ పెరుగుతున్న మృతుల సంఖ్య

సారంగాల్లో చిక్కుకున్న 930 మంది సిబ్బంది..!

కొనసాగుతున్న సహాయక చర్యలు

పెద్దపులి తిరుగుతాంది.. జర పైలం!

కాపరులు, రైతులు, వ్యవసాయ కూలీలు ఒంటరిగా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు.

తాజాగా మరోసారి కలకలం

సిర్పూర్ టి మండల పరిధిలో పెద్దపులి సంచారం మరోసారి కలకలం రేపింది. రావణ్‌పల్లి అటవీ ప్రాంతంలో పెద్దపులి దాడి చేయడంతో ఒక ఎద్దు మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడిపల్లి గ్రామానికి చెందిన రైతు మర్సకోల తెలంగరావుకు చెందిన ఎద్దు, రావణ్‌పల్లి అటవీ ప్రాంతానికి వెళ్లిందని ఈ క్రమంలో అక్కడ పెద్దపులి ఒక్కసారిగా ఎద్దుపై దాడి చేసి హతమార్చిందని తెలిపారు. అటవీ శాఖ అధికారులు, సంఘటనా స్థలానికి చేరుకుని, పులి దాడి జరిగిన తీరును నిర్ధారించుకుంటూ పంచనామా నిర్వహించారు. పులి దాడి వల్ల నష్టపోయిన రైతుకి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తగిన నష్టపరిహారం అందేలా ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తున్నట్టు పేర్కొన్నారు. సిర్పూర్ రేంజ్ పరిధిలో గత కొన్ని రోజులుగా పెద్దపులుల సంచారం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు స్థానిక ప్రజలను హెచ్చరించారు. అటవీ పరిసర ప్రాంతాల ప్రజలు, రైతులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని సిర్పూర్ ఎఫ్‌ఆర్ఓ శ్రీనివాస్ సూచించారు. అనుమతి లేకుండా ఎవరూ కూడా అటవీ ప్రాంతంలోకి వెళ్లవద్దని, ముఖ్యంగా పశువులను అడవి వైపు తోలవద్దని ఆయన స్పష్టం చేశారు.

సింధు జలాలపై తీర్పు.. తొసిపుచ్చిన భారత్

సింధు జలాల ఒప్పందంపై ప్రపంచబ్యాంక్ ఏర్పాటు చేసిన మధ్యవర్తిత్వ కోర్టు ఇచ్చిన తీర్పును భారత్ తోసిపుచ్చింది. ఈ న్యాయస్థానం చట్టవిరుద్ధంగా ఏర్పాటైనదిగా పేర్కొంది. సింధు జలాల ఒప్పందం తాత్కాలిక నిలుపుదల కొనసాగుతుందని స్పష్టంచేసింది. పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం సింధు జలాల ఒప్పందాన్ని భారత్ తాత్కాలికంగా పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రపంచ బ్యాంక్ ఏర్పాటు చేసిన మధ్యవర్తిత్వ కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది.ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడానికి న్యూదిల్లీ చెప్పిన కారణం సహేతుకంగా, రద్దుకు సమర్థనీయంగా లేదని పేర్కొంది. జలాల ఒప్పందం పూర్తిస్థాయిలో అమలు చేయాలని సూచించింది. అలాగే, జమ్మూకశ్మీర్‌లో నిర్మిస్తున్న హైడ్రోఎలక్ట్రిక్ పనులపై పరిమితులు విధించింది. దీనిపై భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెంటనే స్పందించింది. ఈ మధ్యవర్తిత్వ న్యాయస్థానం చట్టవిరుద్ధంగా ఏర్పాటైందని, భారత్ సార్వభౌమ నిర్ణయాలపై తీర్పు చెప్పే అర్హత గానీ, అధికార పరిధి గానీ దానికి లేదని స్పష్టంచేసింది. ఈ కోర్టును మొదటి నుంచీ భారత్ గుర్తించలేదని, దాని విచారణలకు ఎప్పుడూ హాజరుకాలేదని తెలిపింది. కాబట్టి ఆ న్యాయస్థానం ఇచ్చే తీర్పులు ఏవీ చెల్లవని, భారత్ చేపట్టే ప్రాజెక్టులపై వాటి ప్రభావం ఉండదని తేల్చిచెప్పింది.

గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా హైదరాబాద్

ఇప్పుడు అంతర్జాతీయ విద్యా, నైపుణ్య రంగానికి ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కమిటీ తన నివేదికలో స్పష్టం చేసింది. కమిటీ నివేదిక ప్రకారం అమెరికాలోని అత్యుత్తమ 'నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ'తో పాటు బ్రిటన్‌లోని 17 స్వతంత్ర విద్యాసంస్థల సమాఖ్య అయిన 'యూనివర్సిటీ ఆఫ్ లండన్' భారత్‌లోనే తమ తొలి ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు స్పష్టమైన అంగీకారం తెలిపాయి. ముఖ్యంగా నార్త్ ఈస్టర్న్ వర్సిటీ తమ క్యాంపస్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో ఏర్పాటు చేసే అవకాశాలను ముమ్మరంగా పరిశీలిస్తోంది. దీనికితోడు ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచే 'హార్వర్డ్ యూనివర్సిటీ' హైదరాబాద్‌లోని డాక్టర్ ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్ వేదికగా ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, కార్పొరేట్ రంగ ప్రతినిధుల కోసం ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ కోర్సులను నిర్వహించేందుకు పచ్చజెండా ఊపింది. ఈ అంతర్జాతీయ కోర్సులు రాబోయే నవంబర్ నెల నుంచే నగరంలో ప్రత్యక్షంగా ప్రారంభం కానున్నాయి.ఈ పర్యటనలో భాగంగా తెలంగాణ ప్రతినిధి బృందం లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్, ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, లండన్ బిజినెస్ స్కూల్, వర్జీనియా టెక్, ఇంపీరియల్ కాలేజ్ లండన్ వంటి దిగ్గజ విద్యాసంస్థల అధిపతు లతో విస్తృత స్థాయి చర్చలు జరిపింది.ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీతో సంయుక్త పరిశోధనా కేంద్రాలు, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల ఏర్పాటుపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సంస్థల నిపుణుల బృందాలు త్వరలోనే హైదరాబాద్‌లో పర్యటించి ప్రత్యక్షంగా ఇక్కడి వసతులను పరిశీలించనున్నాయి.నర్సరీ నుంచి ఉన్నత విద్య వరకు, అలాగే ఐటీఐలు, పాలిటెక్నిక్ కాలేజీలు, స్కిల్స్ యూనివర్సిటీల ద్వారా యువతలో నైపుణ్యాలను పెంపొందించడం, తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి వాటి ద్వారా విద్యా వ్యవస్థను సమూలంగా మార్చడమే ప్రభుత్వ ఉద్దేశమని నివేదిక స్పష్టం చేసింది.కమిటీ నివేదికను స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న లక్ష్యానికి ఈ విదేశీ పర్యటన, అంతర్జాతీయ వర్సిటీల భాగస్వామ్యం ఊపిరి పోసిందని హర్షం వ్యక్తం చేశారు. మన రాష్ట్ర విద్యార్థులకు, యువతకు హైదరాబాద్‌లోనే ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన విద్య, నైపుణ్యాలు అందేలా రూపుదిద్దుకుంటున్న ప్రత్యేక 'టాస్క్‌ఫోర్స్'కు తానే స్వయంగా నాయకత్వం వహిస్తానని సీఎం ప్రకటిస్తూ, అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు.ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ హైదరాబాద్‌లో అంతర్జాతీయ విద్యా కేంద్రం ఏర్పాటైతే మరిన్ని ప్రపంచ స్థాయి మల్టీనేషనల్ కంపెనీలు, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు తెలంగాణకు తరలివస్తాయని వెల్లడించారు. దీనివల్ల మన యువతకు విస్తృత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు తయారీ, పరిశోధన రంగాలు వేగంగా వృద్ధి చెందుతాయని తెలిపారు. డాక్టర్ ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్ వైస్ చైర్‌పర్సన్ శాంతకుమారి, సీఎం సలహాదారు కె. రామకృష్ణరావు ఈ నాలెడ్జ్ హబ్ ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతుల కల్పన పనులు వేగవంతం చేశామని వివరించారు.

రాబోయే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'లో ప్రపంచ విద్యాసంస్థల భాగస్వామ్యం, క్రీడా రంగా అభివృద్ధిపై ప్రత్యేక కార్యక్రమాన్ని (ట్రాక్) నిర్వహించనున్నట్లు ఉన్నత స్థాయి అధికారులు తెలిపారు.



మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్లెక్సీలో కనిపించని మంత్రి కొండా సురేఖ ఫోటో

'కొండా' ప్రొటోకాల్ ఔట్..! మంత్రి పదవి డౌట్..!!

ప్రొటోకాల్ పాటించారా?

ప్రభుత్వ కార్యక్రమాల్లో సంబంధిత ప్రజాప్రతినిధులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా మంత్రికి సంబంధించిన నియోజకవర్గం లేదా శాఖ పరిధిలో జరిగే అధికారిక కార్యక్రమాల్లో ప్రొటోకాల్ అంశాలను అధికారులు పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. అయితే కేసముద్రంలో జరిగిన తాజా కార్యక్రమాల్లో మంత్రి సురేఖ ఫొటో ఎందుకు లేకపోయిందనే విషయంపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది. ఇది ఉద్దేశపూర్వకంగా జరిగిందా? లేక కార్యక్రమ ఏర్పాట్లలో జరిగిన పొరపాటా? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.

వరుసగా ఇలాంటి పరిణామాలు

మంత్రి సురేఖకు సంబంధించిన కార్యక్రమాల్లో గతంలోనూ ప్రాధాన్యత ఇవ్వలేదనే ఆరోపణలు వచ్చాయి. వరుసగా ఇలాంటి పరిణామాలు చోటుచేసుకుంటే పార్టీ అంతర్గత సమన్వయం, అధికారుల ప్రొటోకాల్ అమలుపై ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. మంత్రి సురేఖ ఫొటో లేకపోవడంపై స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు సమాచారం. ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయంతో ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించాల్సిన సమయంలో ఇలాంటి లోపాలు తలెత్తడం పార్టీ శ్రేణులకు ఇబ్బందికరంగా మారుతుందని కొందరు కార్యకర్తలు పేర్కొంటున్నారు.

నీటిని యథేచ్ఛగా తరలిస్తుంటే ప్రభుత్వం మౌనమేలా?

సైతం పట్టనట్లు వ్యవహరించడం దుర్మార్గం. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన సంస్థే ప్రేక్షకపాత్ర పోషిస్తే.. రాష్ట్ర నీటి హక్కులను ఎవరు కాపాడాలి? కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెంటనే స్పందించాలి

ప్రశ్నార్థకంగా ఆడబిడ్డల భద్రత

తెలంగాణలో ఆడబిడ్డల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. తుక్కుగూడలో నర్స్ హత్య ఘటనపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల ఆస్తులకే కాదని.. ప్రజల ప్రాణాలకు కూడా భద్రత లేకుండా పోయిందని విమర్శించారు. గురుకులంలో చదివి, పేదరికాన్ని జయించి నర్సుగా సేవలందిస్తున్న ఆడబిడ్డ దారుణహత్యకు గురికావడం తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య అనంతరం అత్యాచారం జరిగినట్లు వస్తున్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అరాచకాలు పెరిగి, శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని, ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని విమర్శించారు. హోం శాఖను కూడా నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రంలో పరిస్థితులు ఇంత దారుణంగా మారుతుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు.

రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నాం

మూసీ నదిపై మూసారాంబాగ్‌లో నిర్మించిన కొత్త వంతెనను ముఖ్యమంత్రి ప్రారంభించి అనంతరం మాట్లాడారు. "అంబర్‌పేటలో ఏ కార్యాలయాలూ లేవు. పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. కొంచెం వర్షం వస్తే మూసారాంబాగ్ బ్రిడ్జి మునిగేది. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎందుకు బ్రిడ్జి కట్టలేకపోయింది? మేం రెండేళ్లలోనే వంతెనను పూర్తి చేశాం. ఊరి బయట పది కిలోమీటర్ల అవతల డబుల్ బెడ్ రూంలు కడితే ఇక్కడ ఉన్న వాళ్లకు అవి ఎలా ఉపయోగపడతాయి? అంబర్‌పేటలో 10 ఎకరాల్లో ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు



కట్టాలని కంకణం కట్టుకున్నాం. బతుకమ్మ కుంటను కబ్జా చేయడానికి ప్రయత్నం చేసింది ఎవరో తెలియదా? ఈరోజు బతుకమ్మ కుంట పేదలకు అంకితం అయింది. విమానం నుంచి పూలు చల్లిన ఎడ్ల సుధాకర్.. మళ్లీ బతుకమ్మ కుంటను ఆక్రమించాలని చూస్తున్నారు. ఆయన వెనుక ఉన్నదెవరో ఆలోచించాలి.హైడ్రాపై, నాపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. కబ్జాలు ఎవరు చేస్తున్నారో ప్రజలు ఆలోచించాలి. 2023 డిసెంబర్ 7న మీ ఆశీర్వాదం వల్ల ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాయి. ప్రజా ప్రభుత్వం వచ్చి 1000 రోజులు పూర్తయింది. రేవంత్ రెడ్డిపై బురద చల్లడానికి కొన్ని అల్లరి మూకలు బయల్దేరాయి. చెరువుల్లో ఆక్రమణలు తొలగిస్తున్నామే తప్ప వాటిలో విల్లాలు, ఫామ్‌హౌస్‌లు మేం కట్టలేదు.మేం అధికారంలోకి వచ్చే నాటికి ఆర్థిక పరిస్థితి దివాలా తీసింది. ఏదో తేదీ వచ్చినా జీతాలు ఇవ్వలేని పరిస్థితి. రూ.70 వేల కోట్ల అప్పును.. 9 ఏళ్లలో రూ.8.11 లక్షల కోట్లకు చేర్చారు. 16 మంది సీఎంలు చేసిన అప్పు రూ.70 వేల కోట్లు. కేసీఆర్ ఒక్కరే రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు మధ్య మధ్యలో నన్ను బెదిరిస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక్కసారైనా ఒకటో తేదీనా జీతాలు ఇవ్వకుండా ఉన్నామా? ఆనాడు పరిపాలన ఎలా ఉందో.. నేడు ఏవిధంగా ఉందో ప్రభుత్వ ఉద్యోగులు ఆలోచించాలి.

కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలి

ఉస్మానియా ఆసుపత్రిని 2 వేల పడకలతో రూ.3000 కోట్లతో కడుతున్నాం. వచ్చే ఏడాదిలో ప్రారంభిస్తాం. సనత్‌నగర్ టిమ్స్‌కు మర్రిచెన్నారెడ్డి పేరు, అల్వాల్‌లో ఉన్న టిమ్స్‌కు టి.అంజయ్య పేరు, తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు ఎల్బీనగర్ టిమ్స్‌కు, వరంగల్‌లో ఉన్న టిమ్స్‌కు ప్రొ.జయశంకర్ పేరు పెడతాం. తెలంగాణ అమరుడు శ్రీకాంత్‌చారి కుటుంబాన్ని కేసీఆర్ పట్టించుకోలేదు. బ్రిటిష్ హయాంలో 1931లో కులగణన చేస్తే.. 100 ఏళ్లలో ఈ దేశంలో ఏ నాయకుడు ఆ ధైర్యం చేయలేదు. జనగణన, కులగణన చేస్తారా లేదా గద్దె దిగుతారా అని తెలంగాణ సమాజం ప్రధాని మోదీకి సవాల్ విసిరింది.

కేసీఆర్ 1000 రోజుల్లో ఒక కోటి 24 లక్షల 40 వేల రూపాయలు జీతం తీసుకున్నారన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి 365 రోజులు ఉద్యోగానికి హాజరు కాకపోతే ఉద్యోగం నుంచి డిస్మిస్ చేస్తారు. మరి కేసీఆర్‌ను ఏం చేయాలి. కేసీఆర్‌కు ప్రతిపక్ష నాయకుడి హోదా ఉన్నందుకు ఇన్నిరోజులు సెక్యూరిటీ, ఇల్లు, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తదితర వసతుల కోసం ప్రభుత్వం రూ.21 కోట్లు ఖర్చు చేసింది. కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. ఆయన రాజీనామా కోరుతూ ప్రజలు ఊరూరా ఆందోళనలు చేయాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు.

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదవాలి

● జిల్లా కలెక్టర్ ప్రియాంక



నారాయణపేట ఆగస్టు 31 : ఉన్నత లక్ష్యాలను నిర్దేశిం చుకుని, వాటి సాధన కోసం క్రమశిక్షణతో నిత్యం సాధన చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక విద్యార్థినులకు సూచించారు.సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల గురుకుల బాలికల పాఠశాల/కళాశాలను జిల్లా కలెక్టర్ సందర్శించి ఇంటర్మీ డియట్ విద్యార్థినులతో ముచ్చటించారు.ఈ సందర్భంగావిద్యార్థినులను ఒక్కొక్కరినీ వారి ఇష్టమైన సబ్జెక్టులు, భవిష్యత్ లక్ష్యా ల గురించి అడిగి తెలుసు కున్నారు.ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలకు సంబంధించి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా చదు వుకోవాలని కలెక్టర్ సూచిం చారు. ముఖ్యంగా నీట్ కు ఇప్పటి నుంచే పక్కా ప్రణా ళికతో సిద్ధం కావాలని, ప్రతిరోజూ కొంత సమయం కేటాయించి చదువుతో పాటు పునశ్చరణ, మాక్ టెస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.విద్యార్థినులు తమకు ఆసక్తి ఉన్న రంగంలో ఉన్నత స్థాయికి ఎదగ డానికి కష్టపడి పనిచేయా లని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చదువులో లేదా వసతి, భోజనం,ఇతర సౌకర్యాల కు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.విద్యార్థినులతో కలెక్టర్ స్వయంగా ముచ్చ టించడం పట్ల వారు సంతో షం వ్యక్తం చేశారు.

గద్వాల్ అభివృద్ధికి సౌకర్యాలు కల్పించాలి

● సూపర్‌ఫాస్ట్ రైళ్లకు హాల్ట్, ఈఎస్ఐ ఆసుపత్రి, మేళ చెరువు వద్ద ఆర్వోబీ నిర్మాణానికి వినతి

గద్వాల :



జోగులాంబ గద్వాల జిల్లా అభివృద్ధి, ప్రజలకు మెరుగైన రవాణా, వైద్య సౌకర్యాల కల్పన కోసం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే మోహన్ రావు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి పలు కీలక డిమాండ్లతో వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నేత వెంకట్రాద్రి రెడ్డి సీనియర్ సిటిజన్ ఫోరం తరఫున వినతి పత్రాలు అందజేశారు. గద్వాల రైల్వే స్టేషన్ మీదుగా ప్రయాణించే ముఖ్యమైన సూపర్‌ఫాస్ట్ రైళ్లకు గద్వాలలో హాల్ట్ కల్పించాలని సీనియర్ సిటిజన్ ఫోరం అసోసియేషన్ కోరింది. ఈ మేరకు గతంలో 26-02-2024న దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు మెమోరాండం సమర్పించినప్పటికీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని పేర్కొంది. ఈ సమస్యపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని రైల్వే బోర్డు, రైల్వే మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. గద్వాల రైల్వే స్టేషన్ నుంచి ప్రతిరోజూ సుమారు 3,500 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారని, స్టేషన్ ద్వారా రోజుకు సుమారు రూ.2 లక్షల ఆదాయం వస్తోందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ముఖ్యమైన రైళ్లకు హాల్ట్ కల్పిస్తే గద్వాలతో పాటు అలంపూర్ జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు, పీజేపీ డ్యామ్ తదితర పర్యాటక ప్రాంతాలకు భక్తులు, పర్యాటకుల రాక పెరిగే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా గద్వాల ప్రాంత ప్రజలు, ఉద్యోగుల వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని 100 ఎకరాల భూమిలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించాలని కోరారు. ఈ ఆసుపత్రి ఏర్పాటైతే గద్వాలతో పాటు కర్నూలు, రాయచూర్ ప్రాంతాలకు చెందిన ఉద్యోగులు, ప్రజలకు మెరుగైన వైద్య సేవలబెజ్జంకిలో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలి.

చేయూత పింఛన్ల దరఖాస్తుల గడువు పొడిగింపు

దీనికి అనుగుణంగా ఈ నెల 9వ తేదీ నుంచి 5 కేటగిరిల్లో దరఖాస్తులను ఆహ్వానించింది. నేటితో గడువు ముగియగా.. దరఖాస్తు చేయని వారు ఇంకా ఉండటంతో వారి అభ్యర్థన మేరకు గడువు పొడిగించింది. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణాలు, నగరాల్లో బిల్ కలెక్టర్లు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తారు.

నర్స్ హత్య కేసులో నిందితుడి అరెస్ట్

అత్యాచారం జరిగినట్లు పోస్ట్ మార్టమ్ నివేదిక వెల్లడి

హైదరాబాద్:తుక్కుగూడ నర్సు హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. నర్స్‌పై అత్యాచారం జరిగినట్లు పోస్టు మార్టం నివేదికలో వెల్లడైంది. నిందితుడు సనావుల్లా కూడా అత్యాచారం చేసినట్లు అంగీకరించాడు. దీంతో పోలీసులు రేప్ సెక్షన్ కింద కేసును నమోదు చేయనున్నారు. ఓ ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న యువతి శనివారం అనుమానాస్పద స్థితిలో మరణించిన విషయం తెలిసిందే.

అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్లోబల్ సమ్మిట్

● అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
● ప్రజాభవన్‌లో ప్రత్యేక వార్‌రూమ్ ప్రారంభించండి
● కార్యక్రమం విజయవంతానికి సీనియర్ అధికారులతో వివిధ కమిటీల ఏర్పాటు చేయండి
● డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు
● హాజరైన మంత్రి శ్రీధర్ బాబు



ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్2026ను ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. సమ్మిట్ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.సోమవారం ప్రజాభవన్‌లో వచ్చే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ప్రజా ప్రభుత్వం నిర్వ హించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి సబ్‌కమిటీ సభ్యులు, ఐటీపరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తదితరులు హాజరయ్యారు. సమ్మిట్‌కు సంబంధించిన ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించి, అవసరమైన నిర్ణయాలు వేగంగా తీసుకునేలా ప్రజాభవన్‌లో ప్రత్యేకంగా వార్‌రూమ్ ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. రోజువారీగా ఏర్పాట్ల పురోగతిని పర్యవేక్షిస్తూ, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని ఈ వార్‌రూమ్ ద్వారా మరింత బలోపేతం చేయాలని అన్నారు.సమ్మిట్ నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్ల కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి కమిటీకి సీనియర్ అధికారులను బాధ్యులుగా నియమించాలని ఆదేశించారు. అడ్వైజరీ కమిటీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఇన్విటేషన్ కమిటీ, హాస్పిటాలిటీ కమిటీ, ప్రోగ్రామ్ డిజైనింగ్ కమిటీ, మీడియా?కాంటాక్ట్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ, ఎంఓయూ కమిటీ తదితర కమిటీలను ఏర్పాటు చేసి, సీనియర్ ఐఏఎస్ అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు.ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026కు ప్రత్యేకమైన లోగోను రూపొందించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. అడ్వైజరీ, ఎగ్జిక్యూటివ్ కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేసి , వారితో సమావేశాలు నిర్వహించి సమ్మిట్ కార్యాచరణపై చర్చించాలని తెలిపారు. సమ్మిట్‌లో పాల్గొనే ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వివరించేలా కార్యక్రమ రూపకల్పన ఉండాలని సూచించారు.

ఢిల్లీలో కర్టెన్ రైజర్ కార్యక్రమం

సమ్మిట్‌కు విస్తృత అంతర్జాతీయ, జాతీయ ప్రచారం కల్పించడంలో భాగంగా అక్టోబర్ మొదటి లేదా రెండో వారంలో దేశ రాజధాని ఢిల్లీలో కర్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. విదేశీ దౌత్యవేత్తలు, కేంద్ర మంత్రులు, దేశంలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న తెలంగాణ అధికారులు, ఇతర ప్రముఖులను ఆహ్వానించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు.ఇన్వెస్ట్ సమ్మిట్‌పై ప్రింట్, ఎలక్ట్రానిక్, సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లోని ప్రధాన కూడళ్లు, కీలక ప్రాంతాల్లో హోర్డింగులు ఏర్పాటు చేసి సమ్మిట్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, వివిధ రంగాల్లో అభివృద్ధి అవకాశాలను ప్రచారం లో ప్రధానంగా ప్రదర్శించాలని తెలిపారు.సమ్మిట్ ఏర్పాట్లకు సంబంధించి అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ రోజువారీ పురోగతి నివేదికను రూపొందించి తనకు అందజే యాలని ప్లానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్‌ను ఆదేశించారు.

విదేశాల్లో భిన్నత్వంలో ఏకత్వం.. స్వదేశంలో మాత్రం తూట్లు!

వేదికపైనా స్పష్టంగా ఎందుకు వినిపించకూడదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.అన్న మాట నిజంగా ఆర్ఎస్ఎస్

రైతులకు వరం.. పంట కుంటలతో భూగర్భ జలాల పెంపు

- రేగులగూడెంలో పంట కుంటకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ ఈసం మూతి వీరస్వామి

- అర్హులైన రైతులు ప్రభుత్వ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన



కారేపల్లి, ఆగస్టు 31 (భద్రాద్రి న్యూస్ రాములు):కారేపల్లి మండలం రేగులగూడెం గ్రామపంచాయతీలో రైతులకు మంజూరైన పంట కుంటల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సోమవారం గ్రామపంచాయతీ పరిధిలోని ఎల్లబోయిన నాగేశ్వరరావుకు మంజూరైన పంట కుంటకు సర్పంచ్ ఈసం మూతి వీరస్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఐదు ఎకరాల్లోపు భూమి కలిగి ఉండి, జాబ్‌కార్డు ఉన్న అర్హులైన రైతులకు ప్రభుత్వం పంట కుంటలను మంజూరు చేస్తోందన్నారు. నీటి సంరక్షణలో భాగంగా పంట కుంటలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు పంటల సాగు, చేపల పెంపకం, అజోళ్ల సాగుకు, భూగర్భ జలాల పెంపునకు పంట కుంటలు దోహదపడతాయని పేర్కొన్నారు.అర్హత కలిగిన రైతులు పంట కుంటల కోసం గ్రామపంచాయతీ కార్యాలయంలో లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఒక్కో పంట కుంట నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా రూ.96 వేల వరకు నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు. గ్రామంలోని అర్హులైన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ, క్షేత్ర సహాయకుడు ఈసం భద్రం, గ్రామ పెద్దలు పిట్టల వెంకటేశ్వర్లు, చిన్న వెంకన్న, అడప వెంకటేశ్వర్లు, పిట్టల మధు, పోలెబోయిన శ్రీను, గ్రామ ప్రజలు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

శిరీష మృతిపై నిజాలు నిగ్గు తేల్చాలి!

- ఆదివాసీ ఆడబిడ్డకు అన్యాయం జరిగితే సహించేది లేదు

- సమగ్ర దర్యాప్తు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి: తుడుందెబ్బ నేతలు



కారేపల్లి, ఆగస్టు 31 (భద్రాద్రి న్యూస్ రాములు):ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ యువతి ఉకే శిరీష అనుమానాస్పద మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపి అసలు నిజాలను వెలుగులోకి తీసుకురావాలని తుడుందెబ్బ రాష్ట్ర కోశాధికారి కల్తి రాంప్రసాద్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బచ్చల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.తుక్కుగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న శిరీష అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం తీవ్ర ఆవేదన కలిగించిందని వారు తెలిపారు. శిరీష మృతికి సంబంధించి వెలువడుతున్న ఆరోపణలను పరిగణనలోకి తీసుకుని, ఘటనకు దారితీసిన పరిస్థితులపై అన్ని కోణాల్లో సమగ్ర విచారణ చేపట్టాలని పోలీసులను కోరారు.శిరీష కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆదివాసీ ఆడబిడ్డ మృతిపై వాస్తవాలు వెలుగులోకి వచ్చే వరకు, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు తుడుందెబ్బ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. న్యాయం కోసం అవసరమైతే ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని కొనసాగిస్తామని కల్తి రాంప్రసాద్, బచ్చల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

జిల్లా కార్యదర్శి మిట్టపల్లి సతీష్ ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

వైరా, ఆగస్టు 31,(భద్రాద్రి న్యూస్)

వైరా నియోజకవర్గ పట్టణ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఇటీవల కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమితులైన మిట్టపల్లి సతీష్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మిట్టపల్లి సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ సారధ్యంలో నాకు కార్యదర్శి పదవిని అప్పచెప్పినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి పార్టీని బలోపేతం చేయటంలో నా వంతు పాత్ర పోషిస్తానని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలిపి లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు కృషి చేసే విధంగా ముందుంటానని కోరారు, అభినందన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, దాసరి దానియేలు, దొడ్డ పుల్లయ్య, రమ్య అశోక్, మార్కెట్ చైర్మన్ బోళ్ల గంగారావు, మట్టూరి వెంకటేశ్వరరావు, గొల్లపూడి సర్పంచ్ మేడూరు రామారావు, మచ్చ వెంకటేశ్వరరావు, నరసింహారావు, వెంకటేశ్వర్లు, కొండలరావు, మాజీ మార్కెట్ చైర్మన్ బీడీకే రత్నం, మండల కాంగ్రెస్ నాయకులు సైదా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



చిన్నారుల సౌకర్యమే లక్ష్యంగా.. అంగన్వాడీ కేంద్రంలో లైట్లు, ఫ్యాన్లు

- సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి రాజు చొరవతో మౌలిక వసతుల కల్పన



కారేపల్లి, ఆగస్టు 31 (భద్రాద్రి న్యూస్ రాములు): ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నడిమూరు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల సౌకర్యం కోసం లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి రాజు చొరవతో విద్యుత్ పనుల్లో భాగంగా ఈ ఏర్పాట్లు చేపట్టారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులు ఎండ, ఉక్కపోతతో ఇబ్బందులు పడకుండా, దోమల బెడదకు గురికాకుండా సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అంగన్వాడీ కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ వరలక్ష్మి రాజు పేర్కొన్నారు. లైట్లు, ఫ్యాన్లు అందుబాటులోకి రావడంతో అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడిందని అంగన్వాడీ సిబ్బంది తెలిపారు. చిన్నారుల అవసరాలను గుర్తించి మౌలిక వసతులు కల్పిస్తున్న సర్పంచ్ చొరవను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు, ఆయా, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసి ఆడ బిడ్డ కు అన్యాయం జరిగితే సహించేది లేదు



గుండాల, ఆగస్టు 31 భద్రాద్రి న్యూస్: ములకలపల్లి మండలం, చౌటిగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి యువతి ఉకే శిరీష ఆదివాసీ ముద్దుబిడ్డ కుటుంబ జీవనోపాధి కోసం హైదరాబాదులో నర్సుగా పనిచేస్తున్న తరుణంలో కామాంధుల మృగాల ఆకృత్యాలకు బలైపోయిన ఆదివాసి నిరుపేద మహిళలకు సిఐటియు గుండాల మండల కమిటీ ప్రగాఢ సానుభూతి విప్లవ జోహార్లు అర్పిస్తున్నాము ఉన్మాదుల దాడి హత్యను మహిళ లోకం యావత్ ప్రపంచం విశేష ప్రజానీకం ఖండించాలని దోషులను కఠినంగా ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కో కన్వీనర్ పాయం సారక్క సుశీల గోపి రామస్వామి పద్మ పూలమ్మ ధనమ్మ నాగమణి శకుంతల కృష్ణవేణి లక్ష్మి జరుపల నీలిమ పోలబోయిన వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

వైరా మున్సిపాలిటీలో వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలి

- ప్రజావాణి కార్యక్రమంలో

మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ అధికారులకు వినతి



వైరా, ఆగస్టు 31, (భద్రాద్రి న్యూస్) : వైరా నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఖాతా చంద్రకళ పాల్గొని వైరా మున్సిపాలిటీలో వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని మండల అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాటా చంద్రకళ మాట్లాడుతూ మున్సిపాలిటీలో నివసిస్తున్న స్థానిక ప్రజల అవసరార్థం వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరారు. మున్సిపాలిటీలో నివసిస్తున్న స్థానిక ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించేందుకు వాకింగ్ ట్రాక్ ఎంతో అవసరమని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని స్థలము కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, వుంద్రు శ్యాంబాబు, బిఖ్యా నాయక్, శ్రీకాంత్, మండల అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

గోవిందాలలో నేటి నుంచి మండల స్థాయి క్రీడా సంబరాలు



కామేపల్లి,ఆగస్టు 31 (భద్రాద్రి న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా,క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో కామేపల్లి మండల స్థాయి పోటీలు గోవిందాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి.ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి జి వెంకట్ ఒక ప్రకటన విడుదల చేశారు. పోటీలలో భాగంగా కబడ్డీ,ఖో-ఖో, వాలీబాల్,దూకుడు పోటీ,గుండు విసిరే పోటీ,వంద మీటర్ల పరుగు పందెం నిర్వహించనున్నారు

పోటీల వివరాలు:

తొలి రోజు (సెప్టెంబర్ 1) బాలికల విభాగం పోటీలు
రెండో రోజు (సెప్టెంబర్ 2) బాలుర విభాగం పోటీలు
14 ఏళ్ల లోపు విభాగం 01.01.2013 తర్వాత జన్మించిన వారు అర్హులు.
17 ఏళ్ల లోపు విభాగం 01.01.2010 తర్వాత జన్మించిన వారు అర్హులు.
?ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. నాగేశ్వరరావు, నిర్వహణ కార్యదర్శిగా ఎస్.కే. ముజాహిద్ వ్యవహరిస్తున్నారు. మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను జయప్రదం చేయాలని.మండల విద్యాశాఖ అధికారి జి వెంకట్ కోరారు.

వయసు పెరిగే కొద్దీ కండరాలు బలహీనపడుతున్నాయా? ఇది తెలుసుకోండి



ఇంటర్నెట్ డెస్క్: వయసు పెరిగే కొద్దీ శరీరంలో అనేక మార్పులు చోటుచేసుకుంటాయి. ముఖ్యంగా కండరాల బలం, పరిమాణం క్రమంగా తగ్గడం వల్ల రోజువారీ పనులు చేయడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితినే సార్కోపెనియా అంటారు. వయసు పెరిగే కొద్దీ దీని ముప్పు కూడా ఎక్కువవుతుంది. చాలామంది కండరాల బలహీనతను వృద్ధాప్యంలో సహజంగా వచ్చే మార్పుగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు. కానీ కండరాల బలం గణనీయంగా తగ్గడం వల్ల నడవడం, మెట్లు ఎక్కడం, కుర్చీలోంచి లేవడం వంటి సాధారణ పనులు కూడా కష్టంగా మారవచ్చు. అందుకే సార్కోపెనియా లక్షణాలను ప్రారంభంలోనే గుర్తించడం చాలా ముఖ్యం.

సార్కోపెనియా ఎందుకు వస్తుంది?

సార్కోపెనియా ప్రధానంగా వయసుతో సంబంధం ఉన్న కండరాల నష్టం. వయసు పెరిగేకొద్దీ శరీరక చురుకుదనం తగ్గడం, సరైన పోషకాహారం తీసుకోకపోవడం, ముఖ్యంగా తగినంత ప్రోటీన్ అందకపోవడం వంటి కారణాలు కండరాల బలహీనతకు దారితీయవచ్చు. అలాగే హార్మోన్లలో మార్పులు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు, మధుమేహం వంటి వ్యాధులు, శరీరంలో జరిగే కొన్ని వాపు ప్రక్రియలు కూడా కండరాల ఆరోగ్యంపై ప్రభావం చూపవచ్చు.

సార్కోపెనియా ప్రారంభ లక్షణాలు ఇవే

సార్కోపెనియా ప్రారంభ దశలో లక్షణాలు చాలా స్వల్పంగా ఉండొచ్చు. దీంతో చాలామంది వాటిని పెద్దగా పట్టించుకోరు. అయితే ఈ కింది లక్షణాలు కనిపిస్తే జాగ్రత్తగా ఉండాలి.

చేతులు, కాళ్లలో కండరాల బలం తగ్గడం
మెట్లు ఎక్కడంలో ఇబ్బంది పడటం
కుర్చీలోంచి లేవడానికి ఎక్కువ శ్రమ పడటం
నడిచేటప్పుడు బ్యాలెన్స్ తప్పడం
తరచూ పడిపోతామేమోననే భయం కలగడం
త్వరగా అలసిపోవడం
కారణం లేకుండా బరువు తగ్గడం

ఈ లక్షణాలు కనిపించినంత మాత్రాన సార్కోపెనియా ఉన్నట్లు నిర్ధారించలేం. ఇతర ఆరోగ్య సమస్యలు కూడా ఇలాంటి లక్షణాలకు కారణం కావచ్చు. అందువల్ల అనుమానం ఉంటే వైద్యులను సంప్రదించి సరైన పరీక్షలు చేయించుకోవడం మంచిది.

సార్కోపెనియాను ఎలా నియంత్రించాలి?

సార్కోపెనియాను పూర్తిగా నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం ముఖ్యం. కండరాల బలాన్ని కాపాడుకోవడానికి వైద్యులు, ఫిజియోథెరపిస్టుల సూచనల మేరకు శక్తి పెంచే వ్యాయామాలు ((స్ట్రెంగ్త్ ట్రైనింగ్) చేయడం ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే శరీరానికి అవసరమైన పోషకాలు అందేలా సమతుల్య ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా తగినంత ప్రోటీన్, విటమిన్ డి, కాల్షియం అందేలా చూసుకోవాలి. అయితే ప్రతి ఒక్కరి పోషక అవసరాలు భిన్నంగా ఉంటాయి కాబట్టి, సప్లిమెంట్లు తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. తగినంత నిద్ర, రోజువారీ శారీరక చురుకుదనం, ధూమపానానికి దూరంగా ఉండటం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు కూడా కండరాల ఆరోగ్యానికి తోడ్పడతాయి.

ప్రత్యేక పిల్లల ఆటల పోటీలు







కామేపల్లి,ఆగస్టు 31 (భద్రాద్రి న్యూస్): మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో కొత్త లింగాల ప్రాథమికోన్నత పాఠశాలలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాల పిల్లలకు మండల స్థాయి ఆటల పోటీలను ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి జి. వెంకట్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ ఇట్టా శ్రీనివాసరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడలు ప్రత్యేక అవసరాల పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారిలో ఆత్మవిశ్వాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గోవిందరాల ఉన్నత పాఠశాల దేహదారఢ్య ఉపాధ్యాయులు షేక్ ముజాహిద్ పర్యవేక్షణలో పోటీలు సాగాయి. అనంతరం విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక విద్యాకర్తలు బోదులు ఎం.అనిత కుమారి, టి.శైలజ,జి. శివకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.మాలిక, భౌతిక చికిత్సకులు జి.రూతమ్మ, సంరక్షకురాలు జి.లలిత, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది లు డి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

www.bhadradrinews.com
భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక
Bhadradrinews Telugu Daily
Follow :
@bhadradrinews
మంగళవారం
1 , సెప్టెంబర్ , 2026
www.bhadradrinews.com
epaper.bhadradrinews.com
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

నష్టాల్లో ముగిసిన సూచీలు..

సెన్సెక్స్ 307 పాయింట్లు డౌన్

ముంబయి: దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. భౌగోళిక ఉద్రిక్త పరిస్థితులు సూచీలపై మరోసారి ప్రభావం చూపాయి. అమెరికా– ఇరాన్ పరస్పరం దాడులకు దిగడం, క్రూడాయిల్ ధరలు మళ్లీ పెరగడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్ సూచీలు నష్టపోయాయి. ముఖ్యంగా ఐటీ, మెటల్, రియల్టీ, మీడియా షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 77,130.73 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 77,264.51) వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 76,751.32 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 307.24 పాయింట్ల నష్టంతో 76,957.27 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 95.25 పాయింట్ల నష్టంతో 24,080.40 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.22గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఐటీసీ, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. సన్‌ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఎస్‌బీఐ, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 91.31 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4,451 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

చమురుపై స్పష్టత వస్తేనే..

ముడి చమురు ధరలపై స్పష్టత వచ్చేంత వరకు



ప్రామాణిక సూచీలు పరిమిత శ్రేణిలోనే కదలాడొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక వృద్ధిరేటు గణాంకాలు ఈనెల 31న అధికారికంగా విడుదల కానున్నాయి. తయారీ, సేవల పీఎంఐ, జీఎస్‌టీ గణాంకాలనూ పరిశీలించాలి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ కెవిన్ వార్ష్ కీలక రేట్ల పెంపు దిశగా సంకేతాలిచ్చిన నేపథ్యంలో, మన సూచీలపై ఆ ప్రభావం పడొచ్చు. ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకునే యోచనేదీ లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చూచాయగా చెప్పాకే, చమురు ధరలు పెరగడం ప్రారంభించాయి. ఆగస్టులో ఇప్పటివరకు విదేశీ పోర్టుఫోలియో మదుపర్లు రూ.30,919 కోట్ల పెట్టుబడులు పెట్టారు. నిఫ్టీ-50కి 24,050 వద్ద మద్దతు కనిపిస్తోందని, నిరోధం 24,200-24,350 వద్ద ఎదురు కావొచ్చని సాంకేతిక నిపుణులంటున్నారు. వివిధ రంగాలపై ఈవారం మార్కెట్ నిపుణుల విశ్లేషణలు ఇవీ..ఇటీవల ఉక్కు ధరలు పుంజుకున్నందున ఫెర్రస్ లోహ కంపెనీల షేర్లు రాణించొచ్చు. అల్యూమినియం ధరలు పెరిగే వరకు ఆయా కంపెనీల షేర్లు ఒత్తిడిలో పడొచ్చు. నిఫ్టీ మెటల్ సూచీకి తొలుత 13,220 వద్ద, ఆ తర్వాత 12,700 వద్ద మద్దతు లభించొచ్చు. యంత్రపరికరాల షేర్లు ఒక శ్రేణిలో కదలాడొచ్చు. ముడిపదార్థాల అధిక వ్యయం కారణంగా ఈ రంగ కంపెనీల మార్జిన్లపై ఒత్తిడి ఉంటుందన్న అంచనాలు ఇందుకు నేపథ్యం. అధిక షేర్ల విలువలు లాభాలను పరిమితం చేయొచ్చు. వాహన సూచీ ఇంకా 20 రోజుల చలన సగటు కంటే దిగువనే చలిస్తుండడంతో స్థిరీకరణ దిశలో కొనసాగొచ్చు. ఆగస్టు విక్రయాల్లో టీవీఎమ్‌పీవీ, టాటా మోటార్స్, టీవీఎస్, ఎస్కార్ట్స్ రాణించొచ్చు. ఐటీ షేర్లపై ఫెడ్ ఛైర్ వ్యాఖ్యల ప్రభావం ఉంటుంది. ఏఐ ఆదాయాల డిస్ఫేషన్ విషయంలో దేశీయ ఐటీ కంపెనీలు ఆందోళన చెందుతున్నాయి. అయితే వీటికే ప్రయోజనం చేకూరొచ్చని విశ్లేషకులు అంటున్నారు. ఔషధ కంపెనీల షేర్లు ఒక శ్రేణిలో కదలాడొచ్చు. బలమైన మూలాలకు తోడు, రక్షణాత్మక కొనుగోళ్ల మద్దతున్నా, లాభాల స్వీకరణ, బలహీన మార్కెట్ పరిస్థితులు ఇందుకు కారణం. ఫార్మా సూచీకి 24,400 వద్ద నిరోధం, 23,800 వద్ద మద్దతుతో దిద్దుబాటు కొనసాగొచ్చు. టెలికాం షేర్లు మిశ్రమంగా, ఎంపిక చేసిన షేర్ల ఆధారంగా కదలాడొచ్చు. ఈ వారం బీఎస్ఈ టెలికాం సూచీకి 3,640 వద్ద మద్దతు, 3,790 వద్ద నిరోధం కనిపించొచ్చు. ఈ స్థాయిలకు వెలుపల 3,550 వద్ద మద్దతు, 3,880 వద్ద నిరోధం ఉండొచ్చు.అధిక వ్యయాల కారణంగా మార్జిన్లపై ఒత్తిడి పడే అవకాశం ఉన్నందున సిమెంటు కంపెనీల షేర్లు పరిమిత శ్రేణిలోనే ట్రేడవచ్చు. సమీపకాలంలో సిమెంటుకు గిరాకీ స్థిరంగా ఉంటుందన్న అంచనాల వల్ల నష్టాలు పరిమితం కావచ్చు.ముడి చమురు అధిక ధరలు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్ల నేపథ్యంలో ఎఫ్ఎమ్‌సీజీ విక్రయాల వృద్ధి, లాభదాయకతకు కళ్లెం పడొచ్చు. బలహీన వర్షాలు కూడా ఈ ఉత్పత్తుల గిరాకీపై ప్రభావం చూపొచ్చు. ఇప్పటికే నిల్వల వ్యయాలు పెరగ్గా, ఇటీవలి ధరల పెంపుతో గిరాకీ తగ్గడంతో బేరిష్ సెంటిమెంటు కనిపిస్తోంది.చమురు ధరలు పెరుగుతుండడంతో నిఫ్టీ చమురు-గ్యాస్ సూచీ ఒక శ్రేణిలోనే చలించొచ్చు. ముడిచమురు బ్యారెల్ ధర 90 డాలర్లకు చేరిన విషయం తెలిసిందే. ప్రభావం చూపే వార్తలు లేనందున నిఫ్టీ బ్యాంక్ సూచీ చాలా తక్కువ శ్రేణిలో చలించొచ్చు. తన పోటీదార్లతో పోలిస్తే కోటక్ మహీంద్రా బ్యాంక్ రాణించొచ్చు. నిఫ్టీ బ్యాంక్ 57,000 – 58,000 శ్రేణిలో కదలాడొచ్చు.

ఇంటర్నెట్ లేకున్నా.. యూపీఐ చెల్లింపులు



ముంబై: ఫీచర్ ఫోన్ వినియోగదారుల కోసం ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే ప్రత్యేక సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇంటర్నెట్ లేకపోయినా వారు యూపీఐ చెల్లింపులు చేసేందుకు వీలుగా 'జఖఎ 123ఖజీఎ' సర్వీస్‌ను ఆవిష్కరించింది. దీంతో 20 కోట్ల మందికి పైగా ఫీచర్ ఫోన్ వినియోగదారులు డిజిటల్ చెల్లింపులు చేసేందుకు వీలు కలగనుంది. 2జీ కనెక్టివిటీ ఉన్న ప్రాంతాల్లో నమ్మకమైన లావాదేవీలు నిర్వహించేందుకు ఎస్ఎంఎస్ ఆధారిత వ్యవస్థను ఈ యూపీఐ123పే ఉపయోగించుకుంటుంది. ఈ సర్వీస్‌ను విస్తరించేందుకు నోకియా, హెచ్ఎండీ, లావా ఇంటర్నేషనల్, ఐటెల్ మొబైల్ సంస్థలతో ఫోన్‌పే భాగస్వామ్యం కుదుర్చుకుంది. ప్రీ బండిల్డ్‌గా.. అంటే ఫోన్ కొనుగోలు చేసేటప్పుడు ఫోన్‌తో పాటే వస్తుంది."స్మార్ట్‌ఫోన్‌లకే పరిమితమైన డిజిటల్ చెల్లింపులు 'జఖఎ 123ఖజీఎ' సర్వీస్ ద్వారా దేశంలోని ప్రతి మూలకూ విస్తరిస్తాయి" అని ఫోన్‌పే సీఈఓ సమీర్ నిగమ్ అన్నారు. అందరికీ సమానస్థాయిలో సేవలు అందించే ఉద్దేశంతోనే దీనిని తీసుకొచ్చామన్నారు. దీనిద్వారా యూజర్లు వ్యక్తులకు, వ్యాపారులకు చెల్లింపులు చేయొచ్చని పేర్కొన్నారు. కెమెరా కలిగిన ఫీచర్ ఫోన్ వినియోగదారులు స్కాన్ చేసి చెల్లింపులు చేయొచ్చు. కేవలం చెల్లింపులే కాకుండా బ్యాలెన్స్ తనిఖీ చేయడం, లావాదేవీ హిస్టరీ కూడా తెలుసుకోవచ్చు. తొలిసారి ఈ సదుపాయాన్ని వినియోగించే వారి కోసం ఏఐ హెల్ప్ లైన్‌ను కూడా ఫోన్‌పే అందుబాటులోకి తెచ్చింది. ఇంగ్లిష్ సహా 12 భారతీ య భాషల్లో ఈ సేవల్ని వినియోగించాలో వివరిస్తుంది. భవిష్యత్‌లో బిల్లు పేమెట్లు, రీఛార్జీ వంటి సేవలనూ అందుబాటులోకి తెస్తామని ఫోన్‌పే తెలిపింది.

క్యూ1లో భారత జీడీపీ 7.8%: కేంద్రం వెల్లడి

దిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ మెరుగైన వృద్ధిని నమోదు చేసింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి 7.8 శాతం వృద్ధి నమోదైనట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. గతేడాది ఇదే కాలంలో ఈ వృద్ధి రేటు 6.9 శాతంగా ఉంది. స్థిర ధరల వద్ద లెక్కించే వాస్తవ జీడీపీ 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోని రూ.75.46 లక్షల కోట్లతో పోలిస్తే ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో రూ.81.36 లక్షల కోట్లుగా అంచనా వేసినట్లు కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీనివల్ల 7.8 శాతం వృద్ధి రేటు నమోదైనట్లు తెలిపింది."ప్రపంచవ్యాప్తంగా ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిపథంలో కొనసాగుతోంది" అని కేంద్రం తెలిపింది. ప్రస్తుత ధరల వద్ద లెక్కించే నామినల్ జీడీపీ 10.3 శాతం వృద్ధి రేటు నమోదైనట్లు పేర్కొంది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో రూ.80 లక్షల కోట్లతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో రూ.88.27 లక్షల కోట్లుగా అంచనా వేసింది.

టాటా ఈవీ బుకింగులు మూడింతలు

టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ సీసీఓ వివేక్ శ్రీవత్స

న్యూఢిల్లీ:
విద్యుత్ వాహన (ఈవీ) విభాగంలో మార్కెట్ వాటాను టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్ (టీఎంపీవీ) పెంచుకుంటోంది. గత 6 నెలల్లో ఈవీ బుకింగుల్లో మూడు రెట్ల పెరుగుదల నమోదైందని సంస్థ తెలిపింది. అయితే ఉత్పత్తి సామర్థ్యం పరిమితంగా ఉండటంతో, ఆర్డర్లను వెంటనే ఇవ్వలేకపోతున్నట్లు తెలిపింది. 'గత 2-3 నెలలను గమనిస్తే మేము ప్రతి నెలా మార్కెట్ వాటా పెంచుకుంటున్నాం. గత 6 నెలల్లో మాకు, మార్కెట్‌లో రెండో స్థానంలో ఉన్న సంస్థకు మధ్య వ్యత్యాసం మరింత పెరిగింది. ఈవీల బుకింగుల్లో మేము 3 రెట్ల వృద్ధి సాధించాం. మాకు ఉన్న ఏకైక పరిమితి మా ఉత్పత్తి సామర్థ్యమే' అని టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ ముఖ్య వాణిజ్య అధికారి (సీఓఓ) వివేక్ శ్రీవత్స వెల్లడించారు. టీఎంపీవీలో టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ భాగంగా ఉంది. 'వినియోగదార్లకు మా ఉత్పత్తులపై నమ్మకం పెరుగుతున్నందునే, ఇంతటి గిరాకీ లభిస్తోంది. వివిధ రకాల అవసరాలకు సరిపోయే ఈవీలను విస్తృత శ్రేణిలో అందిస్తున్నామ'ని శ్రీవత్స తెలిపారు. ప్రస్తుత జోరు గమనిస్తే సెప్టెంబరు-డిసెంబరు (పండల) కాలం చరిత్రలోనే అత్యంత ఉత్సాహభరితంగా ఈవీలకు ఉంటుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ విద్యుత్ వాణిజ్య వాహనాల (సీవీల)కూ గిరాకీ బలంగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు టాటా మోటార్స్ లిమిటెడ్ ఎండీ, సీఈఓ గిరీష్ వాఘ్ తెలిపారు. చైనా నుంచి రావాల్సిన బ్యాటరీ సెల్స్ సరఫరాలో ఆటంకాల వల్ల తమ ఇంట్రా ఈవీపై ప్రభావం పడిందని.. సెప్టెంబరు చివరికి ఈ సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈవీలకు సానుకూల గిరాకీ ఉన్నట్లు చెప్పారు. గత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్ధంలో కనిపించిన ఊపును కొనసాగిస్తూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 3,400కు పైగా విద్యుత్ వాణిజ్య వాహనాలకు ఆర్డర్లు లభించినట్లు వెల్లడించారు. 'పీఎం-ఇబస్ సేవా'లో కొత్త టెండర్లు రాబోతున్నాయని, వాటిపైనా ఆశాభావంతో ఉన్నామని వాఘ్ వెల్లడించారు. పూర్తిగా రిటెయిల్ విపణిలో ఉన్న చిన్న వాణిజ్య వాహనాల (ఎస్‌సీవీ) పికప్ విభాగం చాలా బాగా రాణిస్తోందని ఆయన పేర్కొన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో కంపెనీ విద్యుత్ ఎస్‌సీవీల్లో 4 రెట్లకు పైగా వృద్ధి నమోదు చేసింది. సుమారు 3,200 వాహనాలు విక్రయించింది. 850కి పైగా ఈవీ బస్సుల ఆర్డర్లు ఉన్నాయి.

గుడ్ల ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 5.40	₹ 5.42

బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

(22 క్యారెట్లు)	(24 క్యారెట్లు)
₹ 1,80,850	₹ 1,65,772

వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 2,65,000

సముద్ర మంథన్‌పై ఓఎన్‌జీసీ చూపు

సొంత సామర్థ్యాల దిశగా అడుగులు • డ్రిల్‌షిప్ కొనుగోలు లేదా జేవీ యోచనలో కంపెనీ

దిల్లీ: దేశీయంగా చమురు, గ్యాస్ అన్వేషణను వేగవంతం చేసేందుకు ప్రభుత్వ రంగ దిగ్గజ సంస్థ ఓఎన్‌జీసీ (ఆయిల్ అండ్ నాచురల్ గ్యాస్ కార్పొరేషన్) అడుగులు వేస్తోంది. మిషన్ సముద్ర మంథన్‌లో భాగంగా లోతైన సముద్రంలో (డీప్ వాటర్) డ్రిల్లింగ్ సామర్థ్యాన్ని సాధించేందుకు ప్రత్యేక డ్రిల్‌షిప్‌లను నేరుగా కొనుగోలు చేయడం లేదా సంయుక్త సంస్థ (జేవీ) ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టింది. ఇందుకు అనువుగా అంతర్జాతీయ మార్కెట్‌లో సరైన డ్రిల్‌షిప్ యాజమానులను గుర్తించడం, ఆస్తుల విలువను లెక్కించడం, ఒప్పంద చర్చల్లో మద్దతు ఇవ్వడం కోసం నిపుణులైన గ్లోబల్ రిగ్- బ్రోకింగ్ కన్సల్టెంట్‌ను నియమించేందుకు ఓఎన్‌జీసీ ఆసక్తి వ్యక్తీకరణ (ఈఓఐ) జారీ చేసింది.తొలి దశలో భాగస్వాములుగా అర్హతలున్న సంస్థలను గుర్తించి, షార్ట్‌లిస్ట్ చేయడం ద్వారా ప్రాథమిక వాణిజ్య నిబంధనలను ఖరారు చేస్తారు. ఇందుకు కాలవ్యవధి 3 నెలలు. రెండో దశ (6 నెలలు)లో యాజమాన్యం లేదా జేవీ ఒప్పందం చర్చలు, డాక్యుమెంటేషన్, ఫైనాన్సింగ్ పూర్తి చేసి రిగ్‌ను మన దేశానికి తీసుకువస్తారు. 1500 మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ లోతులో పనిచేయగల డీప్‌వాటర్ ఫ్లోటర్ అనుభవం ఉన్న సంస్థలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.దేశీయంగా చమురు ఉత్పత్తి పెంచి, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు రూ.84,084 కోట్ల వ్యయంతో నేషనల్ ఆఫ్‌షోర్



ఎక్స్‌ప్లోరేషన్ స్కీమ్- సముద్ర మంథన్ పథకానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన సంగతి విదితమే. ఇది 2030-31 వరకు అమల్లో ఉంటుంది. ఈ పథకం కింద 60 లోతైన ప్రాంతాల్లో చమురు అన్వేషణ బావులు తవ్వనున్నారు. ఒక్కో బావి నిర్మాణ వ్యయంలో 50% వరకు (గరిష్ఠంగా రూ.675 కోట్లు) ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుంది.ప్రస్తుతం మనదేశంలో డీప్‌వాటర్ డ్రిల్‌షిప్‌లను తయారు చేసే సదుపాయం లేకపోవడంతో, విదేశీ రిగ్‌లపై చార్టర్ విధానంలో ఆధారపడాల్సి వస్తోంది. ప్రైవేట్ లేదా థర్డ్-పార్టీ లభ్యతపై ఆధారపడకుండా శాశ్వత నియంత్రణ సాధించడమే లక్ష్యంగా ఓఎన్‌జీసీ తాజా చర్యలు చేపట్టింది. ఈ లావాదేవీల నిర్వహణ కోసం గిఫ్ట్‌సిటీలో స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్‌పీవీ) ఏర్పాటు చేయడం, ఈసీబీ వంటి విదేశీ వాణిజ్య రుణాల ద్వారా నిధులు సమీకరించే మార్గాలను పరిశీలిస్తోంది.

ఈ వారమూ 7 ఐపీఓలు

ఎక్స్ఛేంజీల్లో 14 కంపెనీల నమోదు

దేశీయ ప్రాథమిక మార్కెట్‌లో ఈ వారమూ ఐపీఓల సందడి కొనసాగనుంది. ప్రధాన విభాగం (మెయిన్ బోర్డు-3), ఎస్ఎంఈ విభాగాల్లో కలిపి మొత్తం 7 కంపెనీలు పబ్లిక్ ఇష్యూలకు రానున్నాయి. 8 మెయిన్‌బోర్డు కంపెనీలు, 6 ఎస్ఎంఈ సంస్థల షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ఈ వారమే నమోదు కానున్నాయి.పర్పుల్ స్టైల్ ల్యాబ్స్ ఐపీఓ ఆగస్టు 31-సెప్టెంబరు 2 మధ్య ఉండనుంది. పూర్తిగా తాజా షేర్ల జారీ ద్వారా కంపెనీ రూ.680 కోట్లు సమీకరించనుంది. ధరల శ్రేణి రూ.546-575. రేస్ ఆఫ్ బిలీఫ్ ఐపీఓ సెప్టెంబరు 1-3 తేదీల్లో రాబోతోంది. తాజా షేర్ల జారీ ద్వారా రూ.125 కోట్లు సమీకరించనుంది. ధరల శ్రేణి రూ.227-239.దీపా జువెలర్స్ ఐపీఓ సెప్టెంబరు 1-3 తేదీల్లో వస్తోంది. తాజా షేర్ల జారీ, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా కంపెనీ రూ.459.72 కోట్లు సమీకరించనుంది. ధరల శ్రేణి రూ.168-177 .ఐపీఓల ద్వారా అశుతోష్ ఫైబర్ రూ.56.35 కోట్లు, శాంతి ఇనార్గానిక్స్ రూ.47.24 కోట్లు, ఫైకెమ్ టెక్నాలజీస్ రూ.14.58 కోట్లు సమీకరించనున్నాయి. ఇవన్నీ ఆగస్టు 31-సెప్టెంబరు 2 మధ్య రాబోతున్నాయి. ఫార్మీస్ ఐపీఓ సెప్టెంబరు 1-3 తేదీల్లో ఉండనుంది. ఈ సంస్థ మార్కెట్ నుంచి రూ.32 కోట్లు సమీకరించనుంది. మెయిన్‌బోర్డు విభాగంలో అగ్‌మాంట్ ఎంటర్‌ప్రైజెస్, హైటెక్ ఇంజినీర్స్ లిమిటెడ్, స్కైవేస్ ఎయిర్ సర్వీసెస్, సింబయోటెక్ ఫార్మాల్యాబ్, అన్ను ప్రాజెక్ట్స్, లుమినో ఇండస్ట్రీస్, ఈఎస్‌డీఎస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ప్రయారిటీ జువెల్స్ కంపెనీల షేర్లు ఈ వారం స్టాక్ మార్కెట్‌లో నమోదు కాబోతున్నాయి.

పశ్చిమాసియాలో శాంతి నెలకొల్పే ప్రయత్నాలకు భారత్ మద్దతు

లక్ష్యంతో చేపట్టే అన్ని ప్రయత్నాలకు భారత్ మద్దతు ఉంటుందని మోదీ హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో ఇరుదేశాల మధ్య వాణిజ్య పరిధిని మరింత విస్తరించనున్నట్లు తెలిపారు.తమ దేశంపై అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా మద్దతు కూడగట్టేందుకు పెజెష్కియన్ ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాము యుద్ధాన్ని కోరుకోవట్లేదన్నారు. 'చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం. కానీ మాపై దురాక్రమణను మాత్రం సహించబోం. బలంతో, దృఢ నిశ్చయంతో ప్రతిస్పందిస్తాం. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచ దేశాలకు కూడా హానికరం. అదే సమయంలో ఆర్థిక, భద్రతా లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రపంచదేశాల మధ్య సమన్వయం అవసరం.ఈ సమావేశం చాలా ముఖ్యమైనది. అనేక దేశాల అధినేతలు ఇందులో పాల్గొంటారు. కొన్ని అంతర్జాతీయ సంస్థలు ప్రపంచంలో తమ గుత్తాధిపత్యాన్ని చాటుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ సమయంలో ప్రపంచ వేదికపై మన ఉనికిని, విభిన్నమైన, స్వతంత్ర స్వరాలను వినిపించడానికి ఇది దోహదపడుతోంది' అని పెజెష్కియన్ పేర్కొన్నారు. ఈ సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ అర్మేనియా ప్రధానమంత్రి నికోల్ పాషిన్యాన్‌ను కూడా కలిశారు. రక్షణ, ఆర్థిక, ఫార్మా, సైన్స్ అండ్ టెక్నాలజీ సహా పలు రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై ఇరువురు నేతలు చర్చించారు. అలాగే, మోదీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ కానున్నారు.

ఢిల్లీలో మరో నిర్భయ తరహా ఘటన..

లిఫ్ట్ ఇచ్చి, కదులుతోన్న బస్సులో బాలికపై గ్యాంగ్ రేప్

న్యూఢిల్లీ: దిల్లీలో మరోసారి నిర్భయ తరహా ఘటన చోటుచేసుకుంది. కదులుతున్న బస్సులో 16 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది పోలీసు వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం ఉత్తర్‌ప్రదేశ్‌లోని మైన్‌పురీ జిల్లాకు చెందిన బాధిత బాలిక.. 11వ తరగతి చదువుతోంది. సరిగా చదవడం లేదని తల్లి తిట్టడంతో ఆగస్టు 4న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా నోయిడాలో ఉన్న తన బంధువును కలిసేందుకు బయల్దేరింది. అయితే భారీ వర్షం కారణంగా గ్రేటర్ నోయిడాలోని పరి చౌక్ ప్రాంతంలో ఆగిపోవాల్సి వచ్చింది. అప్పుడే అటువైపు నుంచి ఒక స్లీపర్ బస్సు వెళ్తుండటంతో.. దాన్ని ఆపింది. అప్పుడు అందులో ప్రయాణికులు ఎవరూ లేరు. కానీ డ్రైవర్, కండక్టర్ ఆమెకు మాయమాటలు చెప్పి ఎక్కించుకున్నారు.ఆ తర్వాత బాలికను బెదిరించి కండక్టర్, డ్రైవర్ ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టారు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించి.. కశ్మీరీ గేట్ ఐఎస్‌బీటీ సమీపంలోని రింగ్ రోడ్డు వద్ద వదిలేశారు. అనంతరం ఆ బాలిక సమీపంలోని పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే డ్రైవర్, కండక్టర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఫోరెన్సిక్ పరీక్షల నిమిత్తం బస్సును సీజ్ చేశారు. మరమ్మతు చేయించుకొని తిరిగి వస్తుండటంతో బస్సులో ప్రయాణికులు ఎవరూ లేరని పోలీసులు వెల్లడించారు.

కెనడాను వీడండి

గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని ట్రంప్ విమర్శలు చేశారు. అమెరికా-కెనడా మధ్య వాణిజ్య ఒప్పందం చివరి నిమిషంలో రద్దయింది. అమెరికా ఇప్పటికే 50 శాతం సుంకాలతో విరుచుకుపడగా.. కెనడా సైతం అగ్రరాజ్యంపై తాజాగా ప్రతీకార సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. కెనడియన్ కార్లు, ట్రక్కులు, ఆటోమోటివ్ విడిభాగాలు, ఉక్కు దిగుమతులపై ట్రంప్ 50శాతం టారిఫ్‌లు విధించారు.

అంతకంతకూ పెరుగుతున్న మృతుల సంఖ్య

కొనసాగుతున్న సహాయక చర్యలు

ఖాట్మండు:జలప్రళయంతో జరిగిన ప్రాణనష్టం నుంచి నేపాల్ ఇంకా బయటపడలేదు. మరణాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. గల్లంతయినవారి కోసం ముమ్మర సహాయచర్యలు జరుగుతున్నాయి. ఆరురోజుల క్రితం వచ్చిన ఈ ఆకస్మిక వరదల కారణంగా నేపాల్ సరిహద్దులో పలు హైడ్రో ప్రాజెక్టులు కొట్టుకుపోగా.. వందలమంది ఆచూకీ గల్లంతైంది. ఆ ప్రాజెక్టుల సొరంగాల్లో 930 మందికి పైగా సిబ్బంది చిక్కుకుపోయి ఉండొచ్చని అధికారులు చెబుతున్నారు. వారిని రక్షించేందుకు ఆర్మీ నిరంతరం శ్రమిస్తోంది.ఈ ప్రకృతి విపత్తులో ఇప్పటివరకు 903 మంది ప్రాణాలు కోల్పోగా.. 4200 మందికిపైగా గల్లంతయ్యారు. వారిలో దాదాపు 500 మంది విదేశీయులున్నారు. హిమానీనదం శిథిలాలు, బండరాళ్లతో చైనా-నేపాల్ సరిహద్దులో ఏర్పడిన సరస్సు కారణంగా ఇంకా వరద ముప్పు పొంచే ఉంది. దాని వల్ల భోటెకోషి నదిలో నీటి ప్రవాహం పెరుగుతూనే ఉంది. ఈ వరద ముప్పుపై చైనా ఇస్తోన్న సమాచారం ఆధారంగా దిగువ ప్రాంత ప్రజలను నేపాల్ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తోంది. ఆదివారం వరద హెచ్చరికల మెసేజ్‌లతో దిగువ ప్రాంత ప్రజల ఫోన్లు దద్దరిల్లాయి. ఇప్పటికే ఆత్మీయులను కోల్పోయి, నిలువనీడలేకుండా మిగిలిన వరద ప్రభావిత ప్రాంత ప్రజలను ఈ అలర్ట్స్ మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. మరోవైపు, త్రిశూలీ నదికి ఆదివారం దాదాపు మూడు గంటల పాటు వరద పోటెత్తడంతో 130 మీటర్ల పొడవైన ఫ్యూల్‌చౌక్-చరౌడీ సస్పెన్షన్ బ్రిడ్జి కొట్టుకుపోయింది.

అందరి అవినీతి బయటపెడతా

ఉసురు తగులుతుంది. ప్రశాంత్‌రెడ్డిని కేసీఆర్ కుమారుడిలా చూసుకుంటే.. ఆయన మా మధ్య చిచ్చుపెట్టారు. కేసీఆర్ ప్రభుత్వం దిగిన రెండో రోజే ఆయన కాంగ్రెస్ పార్టీతో మాట్లాడారు. ఆ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. నెల రోజులు అమెరికాలో ఉండి వేం నరేందర్‌రెడ్డితో సంప్రదింపులు చేశారని ఆరోపించారు. ప్రశాంత్‌రెడ్డికి ప్రజా జీవితం లేదు. ఆయన బాల్కొండ నుంచి పారిపోవాలి. ప్రశాంత్‌రెడ్డి వైఖరి పులిని చూసి నక్క వాతపెట్టుకున్నట్లుగా ఉంది. ఆయన మంత్రి కావడానికి నేను ఎంతో ప్రయత్నం చేశా. ప్రశాంత్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, బాజిరెడ్డి, ఆనాటి బోధన్ ఎమ్మెల్యేను గెలిపించడానికి ఎంతో కష్టపడ్డాను. అయితే వారందరూ నన్ను పరాజితురాలిని చేశారు. నేను ఏం తప్పు చేశానని తిహాడ్ జైలులో పెట్టారు? నిజామాబాద్ జిల్లా కోడలిగా ఉద్యమం చేసిన నన్ను నాలుగేళ్లు ఈడీ, సీబీఐ వేధింపులకు గురిచేశాయి. చివరకు నేను ఏ తప్పు చేయలేదని తేలింది. నన్ను ఎందుకోసం పార్టీ నుంచి బహిష్కరించారు? తెలంగాణ రక్షణ సేన.. పదవుల కోసం పెట్టిన పార్టీ కాదు.
కన్నీళ్లు పెట్టుకున్నానని నేను పిరికిదాన్ని అనుకోవద్దు అని కవిత చెప్పారు. ఈ గడ్డ బిడ్డగా ఇక్కడ మిమ్ములను చూడగానే భావోద్వేగంతో కన్నీళ్లు ఆగడం లేదన్నారు. కేసీఆర్ పెద్ద కొడుకుగా ప్రశాంత్ రెడ్డి చెప్పుకుంటారని.. కానీ,